# ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
25-11-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి: 01
సంచిక: 83

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news


## పుచ్చ లేచిపోద్ది

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కవిత స్ట్రాంగ్ వార్నింగ్

నిరంజన్ రెడ్డికి మూడు ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని కవిత ఆరోపణ

ఆయన అవినీతి కేసీఆర్‌కు తెలియదా అని సూటి ప్రశ్న

హరీశ్ వల్లే నిరంజన్‌పై కాంగ్రెస్ చర్యలు తీసుకోవట్లేదన్న కవిత




**ప్రభాత సూర్య:** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను ఉద్దేశించి "పుచ్చువంకాయ,

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

- ధర్మేంద్ర మృతిపై టాలీవుడ్ ప్రముఖుల భావోద్వేగ స్పందన
- కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స
- సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి
- స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు
- ఆయన గొప్ప నటుడే కాదు, అద్భుతమైన మనిషి అన్న చిరంజీవి
- షోలే 'వీరు' పాత్రను గుర్తుచేసుకున్న పవన్ కల్యాణ్
- ఆయనో శకానికి ప్రతీక అంటూ ఎన్టీఆర్, వెంకటేశ్ నివాళి
- సినీ పరిశ్రమకు తీరని లోటని పలువురు ప్రముఖుల భావోద్వేగం
- ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాలు

**ముంబై, ప్రభాత సూర్య:** భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.

2లో



## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి



- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు.

కొడంగల్,నవంబరు (క్రైమ్ మిర్రర్)

## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

### ఎకరం ధర రూ.137.25 కోట్లు



**హైదరాబాద్, ప్రభాత సూర్య:** హైదరాబాద్ కోకాపేటలో ప్లాట్లు రికార్డు ధర పలికాయి. నియోపోలిస్ దగ్గర రికార్డు స్థాయిలో ప్లాట్లు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఎకరం ధర రూ.137.25 కోట్లు

2లో



## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య:** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు.

# నేడు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలన పంపిణీ



### 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాలకు లబ్ది


### అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నేరుగా పంపిణీ

### ఇందిరమ్మ చీరల నాణ్యతపై సర్వత్రా హర్షం

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** రాష్ట్రంలోని 3 లక్షల 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను రేపు పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలియచేసారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ చీరెల పంపిణీ పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డీలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.

2లో




2లో

## త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్

కొడంగల్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

**కొడంగల్, ప్రభాత సూర్య:** రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం





## బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం

- 42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రయారం
- రాహుల్ బిసి వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం
- వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి
- బిఆర్ఎస్ నేతల సమావేశంలో కెటిఆర్ వెల్లడి

2లో

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు.



రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బ్జడెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బ్జడెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

### వసతుల కల్పనకు కేంద్రం చర్యలు

### సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం

### జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి

**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు.

# కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

(మొదటి పేజీ తరువాయి)

పలికి రికార్డు సృష్టించింది. గత రికార్డులను ఇది తిరగరాసింది. అధికారులు ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించారు. అధికారిక సమాచారం ప్రకారం.. ప్లాట్ నెం. 17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ. 136.50 కోట్లు పలికింది. ప్లాట్ నెం 18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ.137.25 కోట్లు పలికింది. వేలంలో 9.90 ఎకరాలకుగాను ఊఓఆంకి రూ.1,355.33 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. కోకాపేటలో మిగిలిన భూములను నవంబర్ 28వ తేదీన అధికారులు వేలం వేయనున్నారు.కాగా, నియోపొలీస్ లేఅవుట్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున పోటీపడుతున్నాయి. అంతేకాకుండా, ఇక్కడ ఎన్ని అంతస్తులు నిర్మించాలన్నదానిపై పరిమితి కూడా లేదని తెలుస్తోంది. ఫ్లోర్స్ విషయంలో లిమిట్ లేకపోవడంతో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు నిర్మించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ అటు ఓఆర్ఆర్‌కు ఇటు రాయదుర్గం ఐటి కంపెనీలకు దగ్గరగా ఉండటంతో కోకాపేట భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

# ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

# 29న దీక్షాదివస్‌ను విజయవంతం

### జిల్లా ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం


### బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిలుపు

సూర్యాపేట: ఈనెల 29న నిర్వహించనున్న దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్యనేతలతో సన్నాహక సమావేశ నిర్వహించిన అనంతరం జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో.. అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరి పోసిందని గుర్తుచేశారు. రాష్ట్ర ఏర్పాటు సాధనలో ఆరోజే కీలకమని పేర్కొన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్ర మెడలు వంచిందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఉద్యమం ఉవ్వెత్తున లేచి.. అన్ని రంగాలు ఐక్యతతో కలిసి వచ్చినాయన్నారు. అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి దీక్షదివాస్‌కు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. రాష్టానికే ఆదర్శంగా సూర్యాపేటలో దీక్షదివాస్ ను నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు..

# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

(మొదటి పేజీ తరువాయి)

పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర



కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు. సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళు లర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళు లర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు.ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు.

# పుచ్చ లేచిపోద్ది



(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతున్నారని, మరోసారి ఇలా పిచ్చిగా మాట్లాడితే "పుచ్చ లేచిపోతుంది" అని ఘాటుగా హెచ్చరించారు. తండ్రి వయసు వారన్న గౌరవంతో ఇన్నాళ్లూ మౌనంగా ఉన్నానని, ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత, నిరంజన్ రెడ్డిపై సంచలన అవినీతి ఆరోపణలు చేశారు. ఒక్కసారి మంత్రి అయిన నిరంజన్ రెడ్డి మూడు ఫామ్‌హౌస్‌లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. అందులో అసైన్డ్ భూములు కూడా ఉన్నాయని ఆరోపించారు. కృష్ణా నది కాలువ సైతం ఆయన ఫామ్‌హౌస్ నుంచే వెళ్లేలా మళ్లించుకున్నారని స్థానికులు చెబుతున్నారని అన్నారు. ఈ అవినీతి వ్యవహారాలు కేసీఆర్‌కు తెలియవా? లేక హరీశ్ రావు అడ్డుపడి కేసీఆర్ దృష్టికి వెళ్లకుండా కాపాడారా? అని కవిత నిలదీశారు. నిరంజన్ రెడ్డి అవినీతిపై ఇక్కడి చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని, మీడియా ముఖంగా ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళుతున్నానని తెలిపారు. అదే సమయంలో, నిరంజన్ రెడ్డి అవినీతిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కవిత ప్రశ్నించారు. హరీశ్ రావుకు సన్నిహితుడు కావడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను కాపాడుతోందని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు. బీఆర్ఎస్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన కవిత, ఆ పార్టీలో ఉద్యమకారులు ఉండలేక సతమతమవుతున్నారని వ్యాఖ్యానించారు.

# త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

ఈ ఎన్నికల్లో ఎన్నుకోవద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు.సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయాలను పక్కనబెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్‌లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్లలె వెలుగు బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రూ.5వేల కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తామని.. రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఢిల్లీకి నోయిడా తరహాలో కొడంగల్ మారబోతోందని పేర్కొన్నారు.




# నేడు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలన పంపిణీ

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరాల

పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరాల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రం లోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరాలను అందచేయడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరితగతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు. రేపు, మంగళవారం అన్ని నియోజక వర్గాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల ఇంచార్జి మంత్రులు, జిల్లా నుండి ప్రాతినిధ్య వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ స్కాలర్షిప్స్ లను సమర్థవంతంగా పంపిణీ చేయడాని మీ జిల్లాల్లో వెల్ఫేర్ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జ్యోతి బుద్ధా ప్రకాష్, హౌసింగ్ ఎం.డి గౌతమ్, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, పంచాయితీ రాజ్ కమీషనర్ సృజన లు పాల్గొన్నారు.

# అమరజీవి చింతల భూపాల్ రెడ్డికి ఘన నివాళులు

## నాగులకుంటను అభివృద్ధి చేసిన ఘనత చింతల భూపాల్ రెడ్డి కే దక్కుతుంది

## సిపిఎం పార్టీ నాయకులు ఎండి పాషా, బండారు నరసింహ,గోశిక కరుణాకర్



**చౌటుప్పల్. నవంబర్ 24. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని నాగులకుంటను అభివృద్ధి చేసిన ఘనత అపర భగీరథుడు స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి కే దక్కుతుందని జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, గోశిక కరుణాకర్ లు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి చౌటుప్పల సిపిఎం పార్టీ మున్సిపాలిటీ 16వ వార్డు శాఖ ఆధ్వర్యంలో నాగులకుంట వద్ద ఉన్న స్వర్గీయ చింతల భూపాల్ రెడ్డి స్తూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరజీవి కందాల రంగారెడ్డి మరణాంతరం చౌటుప్పల్ లో సిపిఎం పార్టీ అభివృద్ధికై ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగం చేస్తున్న భూపాల్ రెడ్డి పార్టీ కార్యక్రమాల రిత్యా ఉద్యోగానికి వదులుకొని ప్రజాసేవ కోసం సర్పంచ్ గా, ఎంపీటీసీగా ,పనిచేసి చౌటుప్పల్ గ్రామపంచాయతీని జాతీయస్థాయిలో తీర్చిదిద్ది ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. ఆయన సర్పంచ్ గా ఉన్న సమయంలో తంగడిపల్లి రోడ్డులో గల చిన్న కుంటను ఊరికి నీటి కరువు రావడంతో అవసరాల రీత్యా నీటి ఎద్దడిని తీర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు బత్తుల దాసు, బొడ్డు రాజు గోపగోని లక్ష్మణ్, పుష్కాగుల శ్రీనివాస్, ఉష్కాగుల రమేష్, ఎండి ఖయ్యూం ,బత్తుల శంకర్, కల్వకుంట్ల శివ, తూర్పునూరు మల్లేశం, భావనలపల్లి స్వామి, ప్రసాద్, బాబు, జానీ ,యాదయ్య, బత్తుల రమేష్, మల్లేష్, కృష్ణ, 16వ వార్డు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పెద్ద కంజర్ల గ్రామ నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి






## జి జయరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 24:** పెద్ద కంజర్ల గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, పెద్దకంజెర్ల గ్రామంలో కబ్జాలకు గురవుతున్న భూములపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. జయరాజ్, కార్యదర్శివర్గ సభ్యుడు ఏ. మాణిక్యం డిమాండ్ చేశారు. నేడు పెద్ద కంజర్ల ఇళ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్కు మెమోరాండం ఇవ్వడం ఇచ్చారు. ఈ సందర్భంగా జయరాజ్, మాణిక్యం మాట్లాడుతూ సర్వేనెంబర్ 120,121,125 లలో గత రెండు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం గ్రామంలో భూసేకరణ చేసిందని అన్నారు. ఎకరాకు 15 లక్షల 70వేలునష్టపరిహారం ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ అనేక మంది రైతులకు ఇంకా నష్టపరిహారం అందలేదని అన్నారు. గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినప్పుడు జిల్లా కలెక్టర్ గ్రామస్తులు అందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చి, నేడు మోసం చేస్తున్నారని అన్నారు. రెండు సంవత్సరాలు గడిచిన ఏ ఒక్కరికి ఇంటి స్థలం రాలేదని అన్నారు. సర్వేనెంబర్ 120 121 125లలో 50 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కబ్జాలకు గురవుతున్న మండల రెవెన్యూ యంత్రాంగం ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు అని అన్నారు. గ్రామస్తులు ఇంటి స్థలం కోసం ఒక గజం స్థలం ఆక్రమిస్తే పోలీసుల చేత చర్యలు చేపడుతున్నారని, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు 40 నుంచి 50 ఎకరాల భూముల ఆక్రమిస్తున్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. నేరేడు చెరువు సత్యనారాయణ రాజు నరసింహ రాజుల చేతుల్లో పూర్తిగా కబ్జాలకు గురైందని అన్నారు. అరబిందో తత్వాలు కంకర క్రషర్ ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహించుకుంటూ 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని, రెవెన్యూ వారితో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రస్తుతము పెద్ద కంజర్ల భూములు ఎంతో విలువైనవి అని గుర్తు చేశారు. పెద్ద కంజర్ల భూముల పైన జిల్లా రెవెన్యూ యంత్రాంగం తగిన సమగ్ర దర్యాప్తు చేపట్టి, కబ్జాల గురవుతున్న భూమిని కాపాడి ,పేదలకు ఇళ్ల స్థలాల కోసం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాయిలు, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాగభూషణము, ముత్యాలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సందర్శకులను ఆకట్టుకుంటున్న “గాంధీ శిల్ప బజార్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు.....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ మరియు డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గవర్నమెంట్ అఫ్ ఇండియా వారి సంయుక్త నిర్వహణ లో నిర్వహిస్తున్న “గాంధీ శిల్ప బజార్” హస్తకళల ఉత్సవ్ మహిళలనుండి అనూహ్య స్పందన వస్తుంది. ఎంబ్రాయిడరీ డ్రెస్ మెటీరియల్స్, అద్దకం చీరలు. మెటల్ క్రాఫ్ట్, బ్రాస్ మెటల్, చికెంకారి వర్క్ డ్రెస్ మెటీరియల్స్, మొదలైనవి ఎన్నో సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా డాక్టర్ దివ్య రెడ్డి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన లో ఏకదంతాయ, మామవతు శ్రీ సరస్వతి, ముధాకర, దీపావళి, గరుడ గమన, మూషిక వాహన, కొలువై ఉన్నదే, స్వాగతం కృష్ణ, తిల్లాన అంశాలను కళాకారులూ ధార్మిక, శ్రీనిధి, సోనాక్షి, దియారెడ్డి, ఏషిత , నిత్య, శాన్వి, ఇషాని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



కేంద్ర ప్రభుత్వం కార్మికుల తీవ్రంగా నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను ఏకపక్షంగా ప్రకటించడాన్ని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తీవ్రంగా ఖండించారు. నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లతో 29 కార్మిక చట్టాలు నిర్వీర్యమవు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఈ చట్టాలు కొంతమేర కార్మికుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ వచ్చాయని అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ, వేతనాలు, పనిగంటలు, సామాజిక, పారిశ్రామిక భద్రత, తనిఖీ –సమ్మతి యంత్రాంగాలు, సమిష్టి బేరసారాలు వంటివి అమల్లో ఉండేవని అన్నారు. వీటిని కార్మి కులకు మరింత అనుకూలంగా మార్చడానికి బదులుగా కొత్త లేబర్ కోడ్లు కార్మికుల హక్కలను కలరస్తాయని అన్నారు. పెట్టుబడి దారులకు,యజమానులకు, అనుకూలంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కార్మిక చట్టాలతో ఉపాధి, పెట్టుబడులు పెరుగు తాయని ప్రభుత్వం చేస్తున్న వాదన పూర్తిగా నిరాధారం అన్నారు. పెట్టుబడి దారులను రక్షించడం కోసం కార్మికులకు భద్రత లేకుండా వుండేలా ఈ కోడ్లు రూపొందించారని అన్నారు. కార్మిక వర్గం సమ్మె చేసే హక్కును లాక్కోవాలని, అలాగే కార్మికులు సామూహికంగా చేసే ఏ చర్యనైనా నేరపూరితం చేయాలని ఆ కోడ్లు కోరుతున్నాయి. వీటి ద్వారా ప్రభుత్వం, పాలనా యంత్రాంగం కార్మికుల హక్కులను కాలరాస్తాయి” అని అన్నారు. కార్మికులతో నిజాయితీగా సంప్రదింపులు జరపకుండా ఈ కోడ్లను అమలు చేయడంలో ప్రజాస్వామ్య, ఫెడరల్ నిబంధనలను దారుణంగా ఉల్లంఘించడాన్ని తీవ్రంగా ఖండించారు . లేబర్ కోడ్లకు చేసిన అభ్యంతరాలన్నింటినీ ప్రభుత్వం చాలా దురుసుగా తిరస్కరించిందని తెలిపారు. ఈ లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నదని అన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు సమైక్య పోరాటాలను నిర్మించాలని అన్ని కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులకు సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు.



## సంగారెడ్డి జిల్లా ప్రజావాణి 76 దరఖాస్తులు: జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 24:** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 76 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించార అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .అలాగే ప్రజల ప్రాధాన్య సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , మాధురి డి.ఆర్.ఓ పద్మజ రాణి సంబంధిత శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మంగళ మైసమ్మ గుడి వద్ద భూమి పూజ కార్యక్రమం





**బీబీనగర్, నవంబర్ 24( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కొండమడుగు గ్రామంలో శ్రీశ్రీ మంగళ మైసమ్మ గుడి వద్ద ఆఫీస్ రూమ్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆఫీసు రూమ్ దాత సయ్యద్ హైదర్ హుస్సేన్ ఆజాద్ ఆదేశాల మేరకై ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భూమిపూజా కార్యక్రమం మాజీ జెడ్పిటిసి భాషబోయ్న పెంటయ్య చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు,ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్,మాజీ సర్పంచ్ శివగల ఇస్తారి, మాజీ ఎంపీటీసీలు దేశం ముత్యాలు గౌడ్,కడెం చంద్రశేఖర్, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ లు గార్లపాటి కృష్ణమూర్తి గుప్తా, బండమీది జంగయ్య గౌడ్, జల్లి అంజయ్య, దేవస్థానం కోశాధికారి ఆడెపు ఆంజనేయులు,మాజీ ఉపసర్పంచ్ కడెం సాయిలు, మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనకపోయిన రాజ మల్లేష్, గ్రామ పెద్దలు ఎరుకలి బిక్షపతి గౌడ్ బత్తుల శ్రీనివాస్ గౌడ్ మొరగరం పాండు,కడెం జంగయ్య ఆరు ముండ్ల జాంగిర్, ఆకుల శేషు హనుమంతరావు,పంజాల పెద్ద శ్రీనివాస్ గౌడ్,భువనగిరి స్వామి గౌడ్,కడెం జంగయ్య, వట్నాల వెంకటేష్, ఉప్పల ఈశ్వర చారి, ఎరుకల రవి గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రాం

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 24(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్ప్ ప్రోగ్రాంలో భాగంగా ధ్యానము ఒత్తిడి ఎలా తగ్గించుకోవాలి అనే విషయాల పైన అవగాహన కలిగించటానికి గాను హెల్ప్ ప్రోగ్రామ్ యాదాద్రి జిల్లా కేంద్ర సమన్వయకర్త సోమేశ్వరి, మనీ,విద్యార్థిని విద్యార్థులకు మెడిటేషన్ ఒత్తిడి నివారణ మార్గాలను సాధన చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, స్టూడెంట్ కౌన్సిలర్ మంగ్యా నాయక్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## విజయవాడలో పెద్దపాక కు ఘనసత్కారం

### విజయ్ ని అభినందించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ గాయకుడు కళాకారుడు పెద్దపాక విజయ్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా ఘనంగా సత్కరించారు. ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ సారథ్యంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శని ఆదివారాలలో విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో పెద్దపాక విజయ్ కుమార్ కవిత చదివి పాట పాడి సబికులను అలరించారు. అనంతరం జరిగిన సన్మానోత్సవంలో లక్ష్మీ షా పెద్దపాక ను శాలువా కప్పి మేమెంటోతో ఘనంగా సత్కరించి అభినందించారు. నిర్వాహకులు ఎలిమిశ్రీ ఆర్డీవో పలువురు సాహితీ ప్రముఖులు తదితరులు పెద్దపాకను అభినందించారు.

## ఖమ్మంలో ఘనంగా తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల వన మహెూత్సవం

### ముస్లిం మైనార్టీలు విద్య లో ముందు ఉండాలి : జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల వన మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్య వైద్యులఅతిథిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గమహమ్మద్ ముజాహిద్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలల మరియు కళాశాలల ( 5 నుండి ఇంటర్ వరకు) యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ మైనార్టీ విద్యార్థులకు కల్పించే సౌకర్యాల గురించి అడ్మిషన్ల గురించి ఈ విద్యా సంస్థల ద్వారా ఎంబిబిఎస్ నీట్ ఐఐటీలలో సీట్లు సాధించిన విద్యార్థుల గురించి తెలియజేయడం జరిగినది. 2025- 26 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కొరకు వీరి యొక్క సహాయ సహకారాలు అందించవలసిందిగా మరియు మైనార్టీ అడ్మిషన్ల కొరకు గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థి తల్లిదండ్రులకు వివరించవలసిందిగా కోరనైనది. ఈ కార్యక్రమంలో రీజియన్ లెవెల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి ప్రిన్సిపల్స్ జితేశ్ సాహిల్ శైలజ అలేఖ్య సత్యవతి రాంబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ఆహ్వాన సంఘం మరియు జిల్లా అధ్యక్షులు కి అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు షైక్ నజీరుద్దీన్ జిల్లా అధ్యక్షుడు షైక్ హాసన్( ముష్టికుంట్ల) సెక్రెటరీ జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 24 :** హత్నూర మండలం కాసాల గ్రామం 12 వ వార్డులో సందీప్ రెడ్డి స్వామి గృహం వద్ద సోమవారం అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. స్వామి వారి పడి పూజ సందర్భంగా రంగు రంగుల పూలతో స్వామి వారిని అలంకరించి గురు స్వామి ఆంజనేయులు గౌడ్ తో పాటు మిగతా గురు స్వాములు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పడి పూజ సందర్భంగా వివిధ గ్రామాలనుండి అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహం తో ప్రజలు చల్లగా ఉండాలని కోరారు. ఈ పూజలో కన్నయ్య స్వామి,గణేష్ స్వామి,శ్రీనివాస్ రెడ్డి స్వామి,రాజు స్వామి,వెంకటేశం స్వామి,శ్రీనివాస్ గౌడ్ స్వామి, గ్రామస్తులు, స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హలో మాల చలో ఢిల్లీకి బయలుదేరిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు నాయకులు

**కరీంనగర్, నవంబర్ 24( ప్రభాత సూర్య ):** జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 రోజున పాల్గొనడం జరుగుతుంది. కావున మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు. ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన జాతీయ మాలమానాడు రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి మేడి అంజయ్య, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ & రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె రాజు, కరీంనగర్ జిల్లా అధ్యక్షు కాడె శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక ఆంజనేయులు, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కునమల్ల చంద్రయ్య, మానకొండూర్ ఇంచార్జ్ లింగం కుమార్, హుజూరాబాద్ ఇంచార్జ్ జిల్లా జూపాక శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ ఇరుకుల యాదగిరి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, చొప్పదండి టౌన్ ప్రెసిడెంట్ సంబోజి సునీల్, వైస్ ప్రెసిడెంట్ కనుమల్ల చందు గుంటపల్లి రవీందర్,తాళ్ల అంజయ్య సురేష్,దిలీప్, ప్రవీణ్,న్యాత రాజేందర్, యాలాల రమేష్,లింగం కుమార్, దొంత కనకయ్య ,సుంకె కిరణ్,కర్ర మణికంఠ,రొడ్డా మహేష్ ,రొడ్డా చంద్రశేఖర్,మాషం అనిల్, ఎలుక ప్రేమ్ చంద్,రోడ్డ అశ్రిత్ గాజుల ధర్మేందర్, మల్లం అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## చందానగర్ లో భారీగా అల్ప్రాజోలం పట్టివేత.....

### వివరాలు వెల్లడించి న మాదాపూర్ డీసీపీ రితిరాజ్.....





**చందానగర్ ప్రభాత సూర్య :** కల్లు కాంపౌండ్‌లోని కల్లులో కలిపేందుకు ఉపయోగించే అల్ప్రాజోలంను మాదాపూర్? ఎస్ఓటీ పోలీసులు, చందానగర్ పోలీసులతో కలిసి పట్టుకున్నారు. రూ. 12లక్షల విలువైన 1170 గ్రామల అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకొని కల్లు కాంపౌండ్? నిర్వాహకుడిని అరెస్ట్? చేశారు. సోమవారం గచ్చిబౌలిలోని మాదాపూర్? జోన్? డీసీపీ రితిరాజ్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చందానగర్? వేమనరెడ్డికాలనీకి చెందిన జి. బాలమురళికృష్ణ(38), సాయి సుధాకర్?తో కలిసి మెదక్? జిల్లా దౌల్తాబాద్? గ్రామంలో రెండు కల్లు కాంపౌండ్?లు నిర్వహిస్తున్నాడు. కల్లులో కలిపేందుకు ఉపయోగించే అల్ప్రాజోలం అనే డ్రగ్‌ను మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచాన్?పల్లి గ్రామానికి చెందిన రవితేజ అని వ్యక్తి వద్ద రూ. 3 లక్షలకు కేజీ చొప్పున కొనుగోలు చేసిన బాలమురళికృష్ణ మెదక్? నుండి తన కారులో హైదరాబాద్?కు వస్తున్నాడు. సమాచారం అందుకున్న మాదాపూర్ జోన్ ఎస్ఓటీ చందానగర్ పోలీసులతో కలిసి చందానగర్? శ్రీదేవి థియేటర్ వద్ద బాలమురళికృష్ణ కారును అపి చెక్? చేశారు. కారులో తరలిస్తున్న 1170 గ్రామలు అల్ప్రాజోలంను స్వాధీనం చేసుకొని బాలమురళికృష్ణను అరెస్ట్ చేశారు. ఒక గ్రాము అల్ప్రాజోలంతో 600 బాటిళ్ల కల్లు తయారు చేయాలని పోలీసులు పేర్కొన్నారు. ఇలా 1170 గ్రామలు అల్ప్రాజోలం డ్రగ్‌తో 7,02000 బాటిళ్ల కల్లును తయారు చేయాల్సి ఉన్నా.. నిర్వాహకులు కల్లు తయారీలో పెద్ద మొత్తంలో అల్ప్రాజోలంను కలుపుతున్నట్లు గుర్తించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి బాలమురళి రవితేజ నుండి అల్ప్రాజోలం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

## పేదలను ఆదుకుంటున్న రెడ్డి ఖానాపూర్ సేవాసమితి





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 24 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రెడ్డి ఖానాపూర్ గ్రామంలో కొంతమంది యువకులు కలిసి రెడ్డి ఖానాపూర్ సేవాసమితి పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా ఇప్పటివరకు 38 మంది వరకు గ్రామంలో చని పోగా వారికి తల 5000 రూపాయలు వంతున సహాయం చేశారు. అలాగే గ్రామంలో పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం, గ్రామంలో ఉన్నతంగా చదువుకునే విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం, గ్రామంలో ఆడపిల్లల పెళ్లిలకు పుస్తే మెట్టెలు పంపిణీ చేయడం ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. రెడ్డి ఖానాపూర్ గ్రామంలో గడ్డమీది కొమరయ్య అనారోగ్యంతో చనిపోగా ఆయన కుటుంబ సభ్యులకు రెడ్డి ఖానాపూర్ సేవ సమితి ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశామన్నారు . గడ్డమీద కుమార్ తండ్రి బాలప్ప చనిపోగా అతని కుటుంబానికి కూడా 5000 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామస్తుల అందరి సహాయ సహకారాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు ఈ సేవాసమితి ద్వారా నిర్వహిస్తామని వారు తెలిపారు

## భారీగా ఎండిఎంఏ డ్రగ్స్ పట్టివేత ముగ్గురు అరెస్ట్ ?....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** గచ్చిబౌలి, బెంగుళూరు నుండి నగరానికి ఎండిఎంఏ డ్రగ్ తెచ్చి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను మాదాపూర్? ఎస్ఓటీ పోలీసులు చందానగర్ పోలీసులతో కలిసి అదుపులోకి తీసుకున్నారు వీరి వద్ద నుండి 15 గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలిలోని డీసీపీ అఫీస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదాపూర్? జోన్ డీసీపీ రితిరాజ్ వివరాలను వెల్లడించారు. శేరిలింగంపల్లి బాపునగర్‌కు చెందిన డి. హరీష్(28) స్థానికంగా లేబర్ పనిచేతున్నాడు. బెంగుళూరులో ఉండే తన బంధువు అరుణ్? వద్దకు హరీష్? వెళ్లివస్తుండేవాడు. ఈ క్రమంలో అరుణ్‌తో కలిసి ఎండిఎంఏ డ్రగ్ తీసుకోవడం అలవాటు చేసుకున్నాడు. ఎండిఎంఏను బెంగుళూరు నుండి హైదరాబాద్?కు తీసుకువచ్చి అమ్మితే డబ్బులు ఎక్కువగా సంపాధించవచ్చిన తన ఫ్రెండ్స్ సాయికృష్ణ, సాయి మణికంతకు తన ప్లాన్? చెప్పాడు. ముగ్గురు కలిసి 30000 జమా చేసి హరీష్?కు ఇచ్చారు. ఈ డబ్బుతో హరీష్? బెంగుళూరుకు చెందిన తన బంధువు వద్ద 15 గ్రాముల ఎండిఎంఏను కొనుగోలు చేసి తిరిగి హైదరాబాద్?కు వచ్చాడు. ముగ్గురు కలిసి ఈ నెల 23వ తేదిన ఆలిండ్? ఫ్యాక్టరీ సమీపంలోని ఓ పాన్ షాప్ వద్ద ఎండిఎంఏను కస్టమర్లకు విక్రయిస్తున్నారు అనే సమాచారం అందుకున్న మాదాపూర్?జోన్? ఎస్?ఓటీ పోలీసులు చందానగర్? పోలీసులతో కలిసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి రూ. లక్ష 80వేల విలువైన 15 గ్రాముల ఎండిఎంఏను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అరెస్ట్? చేసి రిమాండ్?కు తరలించారు. డిసెంబర్? 31కి బెంగుళూరు నుండి పెద్ద మొత్తంలో ఎండిఎంఏ డ్రగ్‌ను తెచ్చి హైదరాబాద్?లో విక్రయిస్తే భారీగా డబ్బులు వస్తాయనుకున్న ముగ్గురి వ్యక్తుల ప్లాన్‌ను పోలీసులు మొదట్లోనే ఫెయిల్ చేశారు. ఈ సమావేశంలో మాదాపూర్? ఎస్ఓటీ శోభన్?, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్?, చందానగర్? ఇన్‌స్పెక్టర్ విజయ్ ఎస్ఐలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ నేతలరా ఉద్యమాలకు సిద్ధం కండి...!

### ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టండి..

బిసి నాయకులకు పిలుపునిచ్చిన ఆర్ కృష్ణయ్య. బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్... శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సోమవారం దేశోద్ధారక భవన్ లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా బీసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య.భేరి రాంచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీల వాటా దక్కే వరకు పోరాటమాగదని ఆర్ కృష్ణయ్య వ్యాఖ్యానించారు, సమావేశానికి హాజరైన బీసీ నేతలు తమ వాట తమకు దక్కేంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం కార్యచరణ ఏర్పాటు చేసిప్రణాళిక బిసి సంఘాలకు బీసీ కుల సంఘాలకు తెలియజేయడం జరిగింది. బీసీలు ఐకమత్యంగా ఉండాలని లోకల్ బాడీ స్థానిక ఎన్నికల్లో మన ఓట్లతో మనం నాయకులను ఎన్నుకోవాలని గ్రామాల నుండి పట్టణం వరకు ప్రజలకు బీసీలకు మద్దతుగా ఉండాలన్నారు. అనేకమంది బీసీ నాయకులు బీసీ కార్యకర్తలు, అభిమానులు 33 జిల్లాల నుండి పాల్గొని తమ తమ అభిప్రాయాలను ఆర్ కృష్ణయ్యకు తెలిపారు. ఈ విషయమైనా స్పందిస్తూ ఆర్ కృష్ణయ్య ఉద్యమమే ఊపిరిగా ఈ విషయము పై స్పందిస్తూ ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటం దిశగా ముందుకెళ్లి కార్యచరణలో పేర్కొన్న విధంగా రోడ్ల దిగ్బంధం చేయడం. నిరాహార దీక్షలు అదేవిధంగా అన్ని విధాల పోరాటం చేద్దామని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులతో పాటు బేరి రామచంద్ర యాదవ్. బృందం కూకట్ పల్లి కెపిహెచ్ నాయకులు వెంకటయ్య యాదవ్ వెంకటసుబ్బయ్య, నాగరాజు, హరికృష్ణ చారి, భట్టు రాజు, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## నామాపురం-అంతంపేట రోడ్ మరమ్మతులకు శ్రీకారం_ కంచుకట్ల సంపత్ ప్రారంభం




**గట్టుప్పల్ ప్రభాత సూర్య 24:** గట్టుప్పల్ మండలం నామాపురం నుండి అంతంపేట వరకు కలిపే ప్రధాన రహదారి గత రెండు దశాబ్దాలుగా పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితుల్లో ఉండడంతో, రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలిగిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ప్రతి ఏడాది వర్షాకాలంలో రోడ్డుపై వర్షనీరు నిల్వ ఉండటంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, సాధారణ ప్రజలతో పాటు ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులు, వికలాంగులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను మీడియా రిపోర్టులు మరియు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతీయ ఉపాధి హామీ పథకం (NREGS) ద్వారా రహదారి మరమ్మతుల కోసం ?10 లక్షల రూపాయలను మంజూరు చేయించారు.ఈ నిధులతో రోడ్డులోని కంపచెట్ల తొలగింపు, గుంతల పూడ్చివేత వంటి ప్రాథమిక పనులను JCB సహాయంతో కంచుకట్ల సంపత్ ప్రారంభించడంతో రెండు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇది చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి కార్యక్రమమని పేర్కొన్నారు.

## సర్పంచు రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం

### స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన... బీసీ సంఘం నాయకులు

**జనగామ జిల్లా నవంబర్ 23( ప్రభాత సూర్య):** సర్పంచు రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చిన... బీసీ సంఘం నాయకులు 2018 లో ఇచ్చిన రిజర్వేషన్ ప్రకారమే ఇవ్వాలని డిమాండ్... 42% అని మాయమాటలు చెప్పిన ప్రభుత్వం.పాత రిజర్వేషన్ ను తగ్గించడంతో... ఆందోళనలో బీసీలు జిల్లాలో 18 శాతం కు పరిమితం చేయడం విడ్డూరం జిల్లాలో మొత్తం 280 గ్రామ పంచాయతీలకు 100% గ్రామపంచాయతీలు 39రిజర్వేషన్లు ప్రకారం బీసీలకు వచ్చిన గ్రామపంచాయతీలు 45 గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం.. ఆవేదన వ్యక్తం చేస్తున్న బీసీ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో బిసి జిల్లా జెఎసి నాయకులు గడ్డం రాజు గౌడ్, బిసి జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ పీఏసీ మాజీ చైర్మన్ గట్టు రమేష్ గౌడ్ , కో కన్వీనర్ లు అంబాటి కిషన్,రాజ్ పెసరు సారయ్య ముదిరాజ్ ,పొన్న శ్రీనివాస్ జేఏసీ, బంగ్లా శ్రీనివాస్, పులి శ్రీనివాస్ గౌడ్ గట్టు శివ గట్టు సురేందర్, తదితరులు పాల్గొన్నారు



# నేడు పండుగ వాతావరణంలో వడ్డీ లేని రుణాల పంపిణీ

### కలెక్టర్ పి ప్రావీణ్య వెల్లడి ..విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం







**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 24:** జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు మంగళవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో వడ్డీ లేని రుణాలు అందించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు , ఏం ఎల్ సి, ప్రజాప్రతినిధుల సమక్షంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏకకాలంలో వడ్డీ లేని రుణాలు పండగ వాతావరణం లో పంపిణీ జరిగేలా విస్తృత ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సోమవారం సాయంత్రం సచివాలయం నుండి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, తదితరులతో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 25వ తేదీ మంగళవారం అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో వడ్డీ లేని రుణాలు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, పి డి ఆర్ డి ఏ జ్యోతి, అదనపు డిఆర్డిఓ సూర్యారావు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా లో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు పై స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో వడ్డీ లేని రుణాల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. రుణాల పంపిణీ కార్యక్రమాలను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని వారికి ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలోని 15926 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.16.78 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మంగళవారం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ ప్రభుత్వ అభిమతానికి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా పండగ వాతావరణం లో జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమంలో మండల గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు అందరూ హాజరయ్యాలా చూడాలన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా వేలాదిమంది మహిళలకు ఆర్థిక భారం తగ్గి మరింత ఆత్మవిశ్వాసంతో ఆర్థిక అభివృద్ధి సాధనకు మార్గం సుగమం అవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# శేరిలింగంపల్లి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పాఠశాల నిర్మాణం ..

**ప్రభాత సూర్య:** స్థలం మంజూరు చేయాలని హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని కోరిన పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.. శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : శేరిలింగంపల్లి నియోజకవర్గం కు 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయినది. పాఠశాల నిర్మాణం కొరకు హెచ్ఎండిఏ పరిధిలోస్థలం మంజూరు చేయాలని హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని కోరిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. అమీర్ పెట్ లోని హెచ్ఎండిఏ కార్యాలయంలో హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కు ?200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయినది. పాఠశాల నిర్మాణం కొరకు హెచ్ఎండి ఏ పరిధిలోస్థలం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో రూ.200కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో పేద, మద్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా మన శేరిలింగంపల్లి నియోజకవర్గనికి అవకాశం లభించింది. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అడగగానే రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకొరకు బడ్జెట్ కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నా తరపున నియోజకవర్గ ప్రజానీకం తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు



తెలియజేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. కావున నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎండిఏ పరిధిలో ఉన్న స్థలం ను పాఠశాల నిర్మాణం కోసం కేటాయించాలని, హెచ్ఎండిఏ కమిషనర్ ని కోరడం జరిగినది అని, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో పాఠశాల ను నిర్మించడం జరుగుతుంది అని, కావున సరిపడా స్థలం కేటా యించాలని కమిషనర్ ను పి ఏ సి చైర్మన్ గాంధీ కోరడం జరిగినది. దీనికి స్పందించిన హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సానుకూలంగా స్పందించడం జరిగినది. శేరిలింగంపల్లి నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి. పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు.ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది.ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలకపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి మా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలతరుపున, మా తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము,అని ఈ పాఠశాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందుతారని,ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

# విల్లో వుడ్ కెమికల్స్ లిమిటెడ్ కంపెనీ నుండి మరో రెండు సరికొత్త ఉత్పాదనలు

### ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం పురుగుమందుల షాప్ డీలర్ల సమక్షంలో ఆవిష్కరణ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న కంపెనీ డైరెక్టర్ సూర్యదేవర వెంకట బాలాజీ ప్రసాద్

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం నగరంలోని గొరిల్లా పార్క్ నందు ప్రముఖ పురుగు మందుల వ్యాపార సంస్థ అయినటువంటి విల్లోవుడ్ కెమికల్స్ లిమిటెడ్ కంపెనీ నుండి మరో రెండు సరికొత్త ఉత్పాదనలను సంస్థ ప్రతినిధులు ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పురుగు మందుల షాప్ డీలర్ల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించరు ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో కంపెనీ నుండి మరో రెండు సరికొత్త



ఉత్పాదనలను ప్రతి ఒక్క రైతుకు చేరేలా డీలర్లు సాయపడలనీ కోరారు ఇందు లో పాల్గొన్న డీలర్ల పేరుమీద కంపెనీ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా మొదటి రెండు మూడు స్థానాల్లో గెలుపొందిన విజేతలైన డీలర్లకు సంస్థ తరఫున బహుమతులు అందజేశారు అలాగే కంపెనీ బ్రాండ్ ఉత్పాదనలను ఎక్కువ మొత్తంలో రైతుల కు ఉపయోగపడేలా డీలర్లు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కంపెనీ డైరెక్టర్ సూర్యదేవర వెంకట బాలాజీ ప్రసాద్ దక్షిణ భారతదేశపు బిజినెస్ హెడ్ సూర్యదేవర మైత్రి కుమార్ కంపెనీ మార్కెటింగ్ హెడ్ పోన్నం సురేష్ మార్కెటింగ్ మేనేజర్ రవీంద్రనాథ్ జోనల్ మేనేజర్ శ్రీనివాసరావు ఖమ్మం రీజియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు రాక అనేక అవస్థలు

### అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి భోజనం పెడుతున్నాం

### డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులు ఆందోళన

హైదరాబాద్ నవంబర్ 24: రాష్ట్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులు బిల్లులు రాక అనేక అవస్థలకు గురవుతున్నారు. అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి భోజనం పెడుతున్నప్పటికీ బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముందు ఆందోళనకు దిగారు.రేవంత్ రెడ్డి సరఫరా చేసే బియ్యం మొత్తం ప్లాస్టిక్ లెక్క ఉంటున్నాయని నిజామాబాద్ జిల్లా వేంపూర్‌కు చెందిన మధ్యాహ్న భోజన కార్మికురాలు తెలిపారు. పిల్లలకు ఏమన్న అయితే మమ్మల్నే అంటారు కదా అని ఆవేదన చెందారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు భోజనం కూడా ఈ ప్రభుత్వం సరిగ్గా పెట్టడం లేదని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు మాకు జీతాలు పెంచి, సమయానికి జీతాలు, బిల్లులు ఇచ్చిండని తెలిపారు. రేవంత్ రెడ్డి గత సంవత్సరం నుంచి జీతాలు, బిల్లులు ఇవ్వకపోవడంతో రూ.2లక్షల అప్పు చేసి, నా ఇల్లు తాకట్టు పెట్టి పిల్లలకు భోజనం పెడుతున్నానని పేర్కొన్నారు.పిల్లలకు వంట చేద్దామంటే వంట సామాన్లు ఇస్తలేరని.. తమకు జీతాలు కూడా ఇస్తలేరని నిర్మల్ నుంచి వచ్చి ధర్నాలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికురాలు ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు పస్తులు ఉండొద్దని అప్పులు చేసి వంట సామాన్లు కొని భోజనం పెడుతున్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చే బియ్యం బాగోలేవని.. అన్నం అంతా గంజిలాగా అవుతుందని పేర్కొన్నారు. ఆ అన్నం పిల్లలు ఎవరూ తినడం లేదని తెలిపారు.రేవంత్ రెడ్డి పిల్లలకు పంపే బియ్యం మొత్తం రబ్బర్ లెక్క ఉంటున్నాయని నిజామాబాద్ జిల్లా వేంపూర్‌కు చెందినమధ్యాహ్న భోజన కార్మికురాలు తెలిపారు. పిల్లలు రెండు కూరలు పెట్టాలి, కోడిగుడ్డ పెట్టాలని జీవో విడుదల చేసి.. అసలు సామాన్లు పంపించడమే ఆపేసిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఇంట్లో కూడా పేద విద్యార్థులకు పంపించే నాసిరక వంట సామాన్లే వాడతారా అని ప్రశ్నించారు. ఉన్నతాధికారులకు మా బాధలు చెబితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని అంటున్నారని తెలిపారు. వెంటనే తమ జీతాలు పెంచి పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే పురుగుల మందు తాగి చనిపోతామని అన్నారు. వంట సామాన్ల కోసం షాపుల దగ్గరకు వెళ్తే, మధ్యాహ్న భోజన కార్మికులు వస్తున్నారని.. ఉచితంగా సామాన్లు అడుగుతారని భయపడుతున్నారని తెలిపారు. ఏసీలో కూర్చొని చూడటం కాదు.. దమ్ముంటే ఇక్కడికి వచ్చి మాట్లాడు అని సవాలు విసిరారు.8 నెలల నుంచి మాకు జీతాలు లేవు.. సంవత్సరం నుంచి వంట సామాన్ల బిల్లులు లేవని మరో కార్మికురాలు తెలిపారు. మేం గెలిస్తే వంట మనుషుల జీతాలు పెంచుతామని మాటిచ్చి.. ఇప్పుడు కనీసం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. పిల్లలకు భోజనం పెట్టడానికి మా పట్ట గొలుసులు కూడా అమ్మేసుకుంటున్నామని ఆవేదన చెందారు.కేసీఆర్ ఉన్నప్పుడు పిల్లలకు పొద్దున టిఫిన్ పెట్టి, సమయానికి బిల్లులు కూడా ఇచ్చారని తెలిపారు. రేవంత్ రెడ్డి వచ్చాక 11 నెలలు టిఫిన్ పెట్టి బిల్లులు అడిగితే, కేసీఆర్ పెట్టిన పథకానికి మేమెందుకు బిల్లులు ఇస్తామంటున్నారని ఆవేదన చెందారు. 12 నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా రేవంత్ రెడ్డి గోసపెడుతున్నారని అన్నారు.

## కట్టుకున్న భర్తను డీజిల్ పోసి కాల్చి చంపిన భార్యలు

### భీమ్గల్ మండలంలో అత్యంత దారుణం

నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా భీమగల్ మండలం దేవక్కపేట గ్రామంలో సోమవారం దారుణం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాలావత్ మోహన్(38)కు ఇద్దరు భార్యలు. కుటుంబ కలహాలతో మోహన్ తన భార్యలు అయిన ఇద్దరూ భార్యామణులు మోహన్ పై డీజిల్ పోసి కాల్చి చంపారు. మోహన్ కు ఐదుగురు కూతుళ్లు ఉన్నట్లు సమాచారం.. ఈ ఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చినట్లు సమాచారాన్ని సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. అసలు మోహన్ పై తన భార్యలు ఎందుకు హత్యకు పాల్పడ్డారు అనే విషయం విచారణ ద్వారా మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలి

### తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్.

తుగ్గలి: తుగ్గలి మండల పరిధిలో జీవనం సాగిస్తూ ఇల్లు లేని నిరుపేదలు ఇంటి కొరకు దరఖాస్తు చేసుకోవాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.సోమవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత ఇల్లు లేని వారు ఈనెల నవంబర్ 30 లోపు గ్రామ ప్రజల పరిధిలో గల సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా సొంత ఇల్లు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు.2029 సంవత్సరం వరకు ఇదే లిస్టు మంజూరు చేయబడుతుందని,ఇప్పుడు దరఖాస్తు చేసుకోని పక్షంలో నవంబర్ 30 తరువాత 2029 వరకూ మధ్యలో ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబడవని వారు తెలియజేశారు.ప్రస్తుతము ఒక ఇంటి నిర్మాణం విలువ రూ 1,80,000 గా ప్రభుత్వము మంజూరు చేస్తుందని కావున ప్రజలు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా సొంత ఇల్లు నిర్మించుకొని, ఇప్పటివరకు వ్యక్తిగత మరుగుదొడ్డి లేని కుటుంబాల వారు సంబంధిత పత్రాలను జతచేసి సచివాలయంలో పంచాయతీ డెవలప్మెంట్ అధికారి లేక ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు అందజేసినచొ వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరు చేయబడుతుందని,ఇప్పుడు ఖాళీ స్థలమునకు జియో టాగింగ్ చేసి, నిర్మించేటప్పుడు జియో టాగింగ్ చేసి, పూర్తయిన తర్వాత కూడా జియో ట్యాగింగ్ చేసిన తర్వాతే బిల్లు మంజూరు అవుతుందని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

## మృత్యుశకటంగా వచ్చిన ట్రాక్టర్

### టూవీలర్‌ను ఢీకొరడంతో నవ వధువు మృతి

సిద్దిపేట,నవంబర్24(ఆర్ఎన్ఎ): సిద్దిపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నవవధువు మృత్యువాత పడింది. వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టామన్న ఆనందం ఆ నూతన దంపతులకు ఎంతో కాలం నిలవలేదు. కోటి ఆశలతో నూతన బంధంలోకి అడుగుపెట్టిన కొన్నాళ్లకే రోడ్డు ప్రమాదం వారిద్దరినీ వేరు చేసింది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ వధువు ప్రాణాలు కోల్పోగా.. భర్త ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రణతి (24), సాయికుమార్‌లకు ఇటీవల వివాహమైంది. ఉద్యోగ నిమిత్తం వారిద్దరూ సిద్దిపేట నుంచి ద్విచక్రవాహనంపై హైదరాబాద్ వెళ్తుండగా.. పెద్ద చెప్యాల శివారులో అదుపు తప్పిన ట్రాక్టర్ వేగంగా వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. 108 వాహనంలో వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించే క్రమంలో ప్రణతి మృతి చెందింది. సాయికుమార్‌కు తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పెద్ద పీట

### బీసీ సామాజిక వర్గానికి డిసిసి అధ్యక్ష పదవి

### నూతి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేసిన -వేల్పుల మురళి

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి పేర్కొన్నారు. వైరా కి చెందిన బీసీ సామాజిక వర్గం నేత నూతి సత్యనారాయణ కు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి లభించడం పట్ల ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వేల్పుల మురళి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పెద్దపీట వేస్తోందని సంక్షేమ పథకాలలో అదేవిధంగా పార్టీ పదవుల పంపకంలో నామినేటెడ్ పదవుల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ద్వారానే ఈ దేశం ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల వద్దకు చేరవేస్తూ గడిచిన ఈ రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం మరింత పేద ప్రజలకు చేయూతనిచ్చిందని ఉద్యోగ నియమకాల విషయంలో యువతకు పెద్దపీట వేసిందని అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం తన మార్క్ చూపిస్తుందని ఆయన అన్నారు.నూతి



సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో బలమైన శక్తిగా ఎదగన ఉందని పార్టీకి విధేయుడుగా ఉన్న నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డారని అదే మాదిరిగా జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం కూడా కృషి చేయాలని ఆయన కోరారు.

## సర్పంచ్ ఎన్నికల్లో లబ్ది కోసమే ఇందిరమ్మ చీరలు

### ఇందిరమ్మ ఇళ్లు కేవలం తాయిలాల కోసమే

### బిజెపి ఎంపి డికె అరుణ విమర్శలు

**నారాయణపేట,ప్రభాత సూర్య :** పార్టీ గుర్తులపై సర్పంచులు గెలవరు. అలాంటప్పుడు పార్టీ పరంగా రిజర్వేషన్స్ ఎలా ఇస్తారని ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. ఏ రకంగానైనా సర్పంచ్ ఎన్నికల్లో లబ్ది పొందాలని ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలంటూ తాయిలాలు ప్రకటిస్తుందని విరుచుకు పడ్డారు. దసరాకు ఇవ్వాల్సిన చీరలు ఇప్పుడెందుకు ఇస్తున్నన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్ విసిరారు. నారాయణపేటలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలకు దిక్కులేక కేంద్రం నిధుల కోసం కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే సర్పంచుల పదవీకాలం పూర్తికాగానే ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన రూ. 3 వేల కోట్లు పంచాయతీల నిధులు ఆగిపోయాయని వెల్లడించారు. ఆ నిధుల కోసమే కాంగ్రెస్ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేస్తోందిని అన్నారు. ఎన్నికల కోసం కాంగ్రెస్ తీరు చూస్తే నవ్వొస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు, 2024 సర్వే ప్రకారం వార్డ్ మెంబెర్స్ రిజర్వేషన్లు నిర్వహించడం విచారకరమని పేర్కొన్నారు. పార్టీ పరంగా బీసీలకు 42 శాతం




రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు . పిల్లలకు ఫీజు రియింబర్స్‌మెంట్ కావాలా..? కాంగ్రెసొళ్ళు ఇచ్చే ముతక చీరలు కావాలో ఆలోచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కొడంగల్‌కు రోడ్లు వేసుకుంటే హైదరాబాద్ , సికింద్రాబాద్‌లా మారిపోయినట్లేనా ? నని నిలదీశారు. జిల్లా వాసికి ముఖ్యమంత్రి అవకాశం వచ్చినా ఇక్కడి ప్రజలకు ఒరిగింది ఏమిలేదని ఆరోపించారు. కేంద్రం ఇచ్చే నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## బిసిలకు హామీతోనే కాంగ్రెస్ అధికారం

### బీహార్‌లోనూ 42శాతంపై రాహుల్ ప్రచారం

### మాట తప్పడం..మడమ తిప్పడం రేవంత్ నైజం

### మాజీ స్పీకర్ మధుసూధనాచారి విమర్శలు

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**మడమ తిప్పడం.. మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర అని మాజీ స్పీకర్ మధుసూదనచారి విమర్శించారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని .. బిహార్‌లో రాహుల్ గాంధీ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బండ ప్రకాశ్, శ్రీనివాస్ గౌడ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో కలిసి మధుసూదనచారి మీడియాతో మాట్లాడారు. బీసీలకు హామీలు ఇవ్వడంతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మధుసూదనచారి తెలిపారు. హామీలు అమలు చేయనందుకు రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా బీసీల కోసం రూ.20 వేల కోట్లు ఖర్చు పెడతామని అన్నారని గుర్తుచేశారు. కానీ హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాజకీయ జీవితానికి బీసీలు చరమగీతం పాడతారని హెచ్చరించారు.జీవో నంబర్ 46తో బీసీల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లిందని బండ ప్రకాశ్ విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వ చర్యలు ప్రహసనంగా మారిందని అన్నారు. ఆర్టికల్ 340 కింద డెడికేటెడ్ కమిషన్ వేయాలని కోరామని తెలిపారు. రాజ్యాంగబద్ధమైన కమిషన్‌కు రాష్ట్రపతి ఆమోదం కూడా ఉంటుందని చెప్పామని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సూచన పట్టించుకోలేదని మండిపడ్డారు. రెండు ప్రధాన పార్టీలు సంపూర్ణంగా సహకరిస్తే తప్ప ఇది సాధ్యం కాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. బీసీలకు అన్ని రాజకీయ అవకాశాలు ఇచ్చింది బీఆర్ఎస్ మాత్రమేనని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అడుగడుగునా బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ అంటే రాజకీయాల్లో కేవలం 42 శాతం రిజర్వేషన్లే కాదని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల బిల్లులు పాస్ చేసి ఇంకా జీవో ఇవ్వలేదని తెలిపారు. పార్టీ గుర్తులు లేని ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తమిళనాడు తరహా మినహా మరే మార్గం లేదని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.11 వేల కోట్ల బకాయిలు ఉందని తెలిపారు. కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగాలకు వెళ్లలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాలను కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడతామని తెలిపారు. త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ప్లాన్ ప్రకారం బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు నిలదీస్తే వాకిటి శ్రీహరి, అజారుద్దీన్‌కు మంత్రి పదవులు ఇచ్చారని తెలిపారు.

## వివాహేతర సంబంధంలో చిన్నారి హత్య

### తల్లికి, సహకరించిన వ్యక్తికి యావజ్జీవ కారాగారం

### వరంగల్ కోర్టు సంచలన తీర్పు

**వరంగల్,ప్రభాత సూర్య :** వివాహేతర సంబంధించన కేసులో వరంగల్ కోర్టు సంచలన శిక్ష విధించింది. ఈ కేసులో ఇద్దరికి జీవిత ఖైదు విధించారు. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని మూడేళ్ల కూతురిని అతి కర్కశంగా హతమార్చిన తల్లికి, ఆమెకు సహకరించిన మరో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయస్థాన న్యాయమూర్తి వి.బి.నిర్మలాగీతాంబ సోమవారం తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. హైదరాబాద్ చార్మినార్ ప్రాంతంలో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న సయ్యద్ యూసఫ్‌కి భార్య, ఇద్దరు పిల్లలు. వారిని పట్టించుకోకపోవడంతో పిల్లలను తీసుకొని భార్య యూసఫ్‌ను వదిలి పెట్టి వెళ్లింది. అదే ప్రాంతంలో సయ్యద్ హాజీరా బేగం తన భర్త ఇంతియాజ్ అలీ, మూడేళ్ల కూతురు ఫాతిమా సబాతో నివసిస్తున్నారు. యూసఫ్‌కు, హాజీరా బేగం మధ్య పరిచయం పెరిగి వివాహేతర సంబంధం ఏర్పడింది. హైదరాబాద్‌లో ఉండటం క్షేమం కాదని భావించి వీరిద్దరూ చిన్నారి ఫాతిమా సబాతో కలిసి వరంగల్‌లోని రంగశాయిపేటకు వచ్చారు. పాతసామాను వ్యాపారి మహ్మద్ ఖాసిం వద్ద పనికి కుదిరారు. అదే వ్యాపార ప్రాంగణంలో ఒక గదిలో జీవిస్తున్నారు. కొన్నాళ్ల తరువాత వివాహం చేసుకోవాలని హాజీరా బేగం యూసుఫ్‌ను కోరింది. చిన్నారిని అడ్డు తొలగిస్తేనే వివాహం చేసుకుంటా ననడంతో ఆమె అంగీకరించింది. దీంతో యూసఫ్ 2022 ఏప్రిల్ 23న నిద్రిస్తున్న చిన్నారి రెండు చేతులను గట్టిగా పట్టుకొని గిరాగిరా తిప్పి నేలకు కొట్టాడు. ఆ వెంటనే కన్నతల్లి ఆ చిన్నారి నోరుమూసి గొంతు నులిమేసి హత్య చేసింది. ఈ విషయంపై పాత సామాన్ల వ్యాపారి ఖాసిం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్స్‌కాలనీ పోలీసులు హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావటంతో న్యాయస్థానం నిందితులిద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

## ఎడిటోరియల్



రాష్ట్రంలోనే అత్యంత ప్రమాదకర రోడ్డు మార్గాల్లో అదొకటి.. బాగా రద్దీగా ఉండే రూట్లలో ఇదొకటి. నిత్యం చీమల బారులా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అడుగుకో గుంత.. వాహనం అదుపుతప్పితే ప్రాణంపోయినట్లే. నేతలు హామీలు ఇచ్చినా.. ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డు రూపు మాత్రం మారడం లేదు. చేవెళ్ల బస్సు ప్రమాదం నేపథ్యంలో మరోసారి వార్తల్లోకెక్కింది.బీజాపూర్ – హైదరాబాద్ జాతీయ రహదారి మొత్తం మూలమలుపులు, ఇరుకైన రోడ్లు ప్రస్తుతం ప్రయాణికులకు వెన్నులో వణుకు పుట్టిస్తున్నది. ఉదయం, రాత్రి వేళలో ఈ రహదారి గుండా ప్రయాణాలు ప్రమాదాలకు పిలుపులుగా మారాయి.

# ఈ రోడ్డు బాగుపడేది ఎప్పుడూ

రయ్.. రయ్ అంటూదూసుకుపోతున్న డంపర్లు, టిప్పర్లు, లారీల మోతకు ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు.నిబంధనలకు విరుద్ధంగా రాకపోకలు సాగించడంతోపాటు పరిమితికి మించి తమ వాహనాల్లో టన్నుల కొద్ది లోడుతో రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఈ రహదారంతా అడుక్కో గుంత మాదిరిగా ప్రమాదకరంగా మారింది. గత మూడు రోజుల క్రితం చేవెళ్ల సమీపం మిర్జాగూడ వద్ద రోడ్డుపైన గుంతను తప్పించబోయి అతివేగంతో కంకర టిప్పర్.. ఆర్టీసీని బస్సును ఢీ కొట్టిన ఘటనలో 19 ముందు ప్రయాణికులు మృతి చెందిన ఘటన అందరిని కలిచి వేస్తుంది. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం రోడ్డువిస్తరణ పనులు జాప్యం.. ప్రజాప్రతినిధుల అలసత్వం...అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.గత 10 ఏళ్ల నుంచి బీజాపూర్ –హైదరాబాద్ రోడ్డు విస్తరణ మీదనే చేవెళ్ల రాజకీయం నడుస్తూ వస్తుంది. కర్ణాటక రాష్ట్రంలోని పలు ముఖ్యమైన జిల్లాలు, వికారాబాద్ నారాయణపేట జిల్లాల కు కొడంగల్, తాండూరు, పరిగి చేవెళ్ల నియోజకవర్గం మీదుగా వెళ్లే రహదారి ప్రధాన రోడ్డు కావడం గమనార్హం. వివిధ ప్రాంతాల ప్రజలంతా రాష్ట్ర రాజధానికి రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈరహదారి ప్రతినిత్యం చీమలదండులా వాహనాల బారులు కనిపిస్తూ ఉంటాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన రోడ్డు విస్తరణ కాకపోవడంతో ప్రతినిత్యం ప్రమాదాలు చోటుచేసుకుని వందలాది ప్రాణాలు పోవడంతో పాటు పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.అప్పా జంక్షన్ నుంచి మోయినాబాద్, చేవెళ్ల, మన్నెగూడ, వికారాబాద్ వరకు రహదారి అస్తవ్యస్తంగా మారింది. గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేసినా ఇటీవల కురిసిన వర్షాలకు బీటీరోడ్డు తేలి అధ్వానంగా మారింది. ప్రతినిత్యం ఈ రహదారి నుంచి రైతులు పండించిన పంటలు, కూరగాయలు, పూలు, పండ్లు, తాండూరు నుంచి సిమెంట్ ట్యాంకర్లు, బండలు, పెద్దేముల్ నుంచి సుద్ద, వికారాబాద్, మర్పల్లి, మోమిన్ పేట్, నవాబ్ పేట్ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో ఎర్రమట్టి లారీలు రోజు రాకపోకలు సాగిస్తుంటాయి.పరిమితికి మించి సరుకు రవాణా చేసినా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. తెలిసిన కూడా మామూళ్ల మత్తులో రవాణా శాఖ అధికారులు తూతూమంత్రంగానే తనిఖీలు నిర్వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు ఫోర్ లైన్ల రహదారి కోసం ఐదేళ్ల క్రితమే రూ.925 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అయితే అయితే రోడ్డుకి ఇరువైపులా మర్రిచెట్ల తొలగింపు విషయంపై కొందరు పర్యావరణవేత్తలు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు దాఖలు చేయడంతో పనులకు బ్రేక్ పడింది. గతంలో మంత్రులుగా పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి, మాజీఎంపీ రంజిత్ రెడ్డి, ప్రస్తుత ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యపై ఉమ్మడి రంగారెడ్డి ప్రజలు ప్రస్తుతం గుర్రుగా ఉన్నారు. రోడ్డు విస్తరణ విషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపడంలో విఫలం కావడంతోనే రోడ్డు ప్రమాదాలను బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు నాలుగు రోజుల నుంచి చేవెళ్ల, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలంతా రోడ్డు విస్తరణ చేపట్టాలంటూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా గత పాలకుల తీరుపై విమర్శలు గుప్పిస్తూ అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. రోడ్డు ప్రమాదాల పైన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. రోడ్లు బాగుంటేనే ప్రమాదాలు ఎక్కువ జరగుతాయని ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం పై ప్రజలు మండిపడుతున్నారు.రోడ్డు సరిగా లేకపోతేనే యాక్సిడెంట్లు కావు బండ్లు నెమ్మదిగా వెళ్తాయి...రోడ్లు ఎంత మంచిగా ఉంటే అన్ని ప్రమాదాలు జరగుతాయని అయన కామెంట్ చేయడం పై ప్రజలంతా అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. మరో పక్క చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగిన రోజే ఎమ్మెల్యే కాల యాదయ్య షాబాద్ లో అభివృద్ధి కార్యక్రమంలో జిమ్ ఓపెనింగ్ పాల్గొనడం పై ఆయనపై సైతం పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గంలో ఇంత పెద్ద ప్రమాదం జరిగి 19 మంది చనిపోతే స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి..ప్రారంభోత్సవాలో ఎలా పాల్గొంటారని నియోజకవర్గ ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. ఇది ఇది ప్రజల సమస్యలపై నేతలకు ఉన్న చిత్తశుద్ధి అంటూ పలు సామాజిక వేదికల మీద విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !



తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యయాని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమిక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.


## చంద్రయాన్ 3 దిశగా అడుగులు

### 2027లో గగన్ యాన్

చంద్రుడి నుంచి మట్టి శాంపిల్స్ తీసుకువచ్చేందుకు 2028లో చంద్రయాన్%–%4 మిషన్ ను చేపట్టనున్నట్టు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) చైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. 2035 నాటికి భారత్ సొంత స్పేస్ స్టేషన్ను కూడా నిర్మించుకోనుందని ప్రకటించారు. 2027లో చేపట్టే గగన్ యాన్ మానవ సహిత అంతరిక్ష యాత్ర షెడ్యూల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 7 రాకెట్ ప్రయోగాలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది చేపట్టే ప్రయోగాల్లో పూర్తి స్వదేశీ పరికరాలతో రూపొందించిన పీఎస్ఎల్వీ రాకెట్, ఒక కమర్షియల్ కమ్యూనికేషన్ శాటిలైట్ మిషన్, మరికొన్ని పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ మిషన్లు కూడా ఉన్నాయని తెలిపారు. చంద్రయాన్%–%4 మిషన్ కు కేంద్రం ఆమోదం తెలిపిందని, ఇది ఇస్రో చరిత్రలోనే అత్యంత క్లిష్టమైన మిషన్గా నిలుస్తుందన్నారు. 2028లో ఈ మిషన్ను చేపడతామన్నారు. ప్రస్తుతం చంద్రుడి నుంచి మట్టి శాంపిల్స్ను తీసుకురాగలిగే సత్తా అమెరికా, రష్యా, చైనాకే ఉందని, ఈ మిషన్ సక్సెస్ అయితే భారత్ వాటి సరసన చేరుతుందన్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువంపై వాటర్ ఐస్పై అధ్యయనం కోసం జపాన్ ఏరోస్పేస్ ఎక్స్ప్లొరేషన్ ఏజెన్సీతో కలిసి 'లూపెక్స్' మిషన్ కూడా చేపట్టనున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా, తదితర దేశాల నేతృత్వంలోని ఐఎస్ఎస్, చైనాకు చెందిన తియాంగాంగ్ స్పేస్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయని, భారత్ కూడా 2035 నాటికి సొంత స్పేస్ స్టేషన్ ను ఏర్పాటు చేసుకోనుందని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే పనులను ప్రారంభించామన్నారు. 2028 నాటికల్లా తొలి 5 మాడ్యూల్స్ను కక్ష్యలోకి చేరుస్తామన్నారు. మానవ సహిత మిషన్ చేపట్టడానికి ముందు నిర్వహించే మానవ రహిత మిషన్ల షెడ్యూల్ ను మాత్రమే మార్చామన్నారు. వీటిని ఈ ఏడాదిలోనే పూర్తి చేస్తామని, షెడ్యూల్ ప్రకారం 2027లో మానవ సహిత మిషన్ ఉంటుందన్నారు.

# బీహార్‌కు పాకిన సిస్టర్స్ ఫైట్.

లాలూ ప్రసాద్ యాదవ్ ఇంట్లో పుట్టిన ముసలం ఇప్పట్లో చల్లారేలా లేదు. ఎన్నికల ఫలితాల తర్వాత నీవల్లే అంటే నీవల్లే అంటూ మొదలైన అంతర్గత విబేధాలు.. చివరికి లాలూ కూతురు, ప్రస్తుత ఆర్జేడీ చీఫ్ తేజస్వీ యాదవ్ సోదరి పార్టీని వీడే వరకు వచ్చింది. అంతే కాదు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం సంచలనంగా మారింది. పార్టీనే కాదు.. పాలిటిక్స్ నుంచి కూడా తప్పుకుంటున్నాను.. కుటుంబంతో కూడా సంబంధాలు తెంచుకుంటున్నా అంటూ చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. పార్టీలో తనకు తీవ్ర అవమానం జరిగిందని ఈమె తెలిపారు. ఘోరంగా బూతులు తిట్టారని అన్నారు. తనపై చెప్పు విసిరేందుకు ఎత్తారని.. చివరికి తన కిడ్నీపైన కూడా నీచంగా కామెంట్స్ చేశారని ఆరోపించారు. తన నన్ను డర్టీ అన్నారు. మా నాన్న బతకాలని కిడ్నీ ఇచ్చాను. కోట్లు తీసుకుని.. కిడ్నీ ఇచ్చి.. టికెట్ పొందానని.. ఆరోపిస్తున్నారు. పెళ్లైన అందరు కూతుళ్లకు నా అభ్యర్థన ఒకటే.. మీ ఇంట్లో కొడుకు.. సోదరుడు ఉంటే.. మీకు దైవ సమానుడైన తండ్రికి మీ కిడ్నీ ఇవ్వకండి. ఆ అవకాశం కొడుకులకే కల్పించండి. మీరు మీ భర్త వైపు మీ కుటుంబాన్ని కేర్ తీసుకోండి.. ఆ విషయంలో నేను చేసింది చాలా పాపంగా మారింది. నా కుటుంబాన్ని, అత్తామామలను, భర్తను, కొడుకును కాదని.. భర్త పర్మిషన్ కూడా తీసుకోకుండా.. నా దేవుడు.. నా తండ్రిని కాపాడేందుకు ఇచ్చిన కిడ్నీని ఇప్పుడు డర్టీ కిడ్నీ అంటున్నారు. నాలాగ ఎవరూ మిస్టేక్ చేయకండి. నా లాంటి కూతురు ఎవరికీ ఉండదు.. అంటూ పోస్ట్ చేశారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఆ



ఆత్మగౌరవాన్ని ఎప్పుడూ కోల్పోనని.. పరోక్షంగా సోదరుడు తేజస్వీ యాదవ్ పై సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ నుంచి వయటకు రావడం వెనుక అంతర్గతంగా చాలా పెద్ద గొడవలే జరిగిఉంటాయి అనే ఊహాగానాల మధ్య ఆమె మరో బాంబ్ పేల్చారు. ఎక్స్ లో చేసిన మరో పోస్ట్ తీవ్ర చర్చలకు దారితీసింది. నిన్న ఒక సోదరి, ఒక కూతురు, ఒక పెళ్లైన మహిళ, ఒక తల్లి అవమానానికి గురైంది. ఆమెను ఘోరంగా తిట్టారు.. చెప్పును చూపించారు.. సెల్ఫ్ రెస్పెట్ విషయంలో ఎక్కడా తగ్గను.. నిజాయితీని ఎప్పుడూ పాతిపెట్టను.. ఎన్నో అవమానాల మధ్య బయటకు వచ్చాను. తీవ్ర వేదనలో ఉన్న పేరెంట్స్ ను, అక్కాచెల్లెళ్లను వది బయటకు రావడం జరిగింది. నా తల్లిగారి ఇంటి నుంచి నన్ను గెంటివేశారు. నన్ను ఒక అనాధగా మార్చారు.. రోహిణి లాంటి కష్టాలు ఎవరికీ రావద్దు.. రోహిణి కూతురు ఎవరికీ ఉండదు.. అంటూ భావోద్వేగమై ట్వీట్ చేశారు. ఈ పోస్ట్ చేసిన గంటకే మరో ట్వీ చేశారు రోహిణి. నిన్న నన్ను తిట్టారు..

రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ సారి అధికారం మాదే అనుకున్న మహాగట్బంధన్ ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చింది. దీంతో కూటమిలోని ముఖ్యమైన పార్టీ ఆర్జేడీలో లుకలుకలు బయటపడుతున్నాయి. లేటెస్టుగా పార్టీని వీడుతూ లాలూ ప్రసాద్ యాదవ్ కూతురు రోహిణీ ఆచార్య తీసుకున్న నిర్ణయం సంచలనంగా మారింది. పార్టీతో పాటు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఆమె 2025 నవంబర్ 15వ తేదీన ప్రకటించారు.చాలా కాలంగా పార్టీ పరంగా రగులుతున్న అసంతృప్తి ఎన్నికల ఫలితాల తర్వాత బయటపడింది. పార్టీలో ఉండలేనని.. పార్టీ ఓటమికి కారణం అనుసరిస్తున్న విధానాలేనని పరోక్షంగా తన సోదరుడు, పార్టీ ప్రసిడెంట్ తేజస్వీ యాదవ్ కు చురకలంటించారు. నేను రాకీయాల నుంచి తప్పుకుంటున్నాను.. కుటుంబంతో సంబంధాలు తెంచుకుంటున్నాను. సంజయ్ యాదవ్, రమీజ్ సలహా ప్రకారం పార్టీని వీడుతున్నాను.

# రొమాంటిక్‌తో పాటు....యాక్షన్ హీరో


## ఎన్నో హిట్ చిత్రాలు ధర్మేంద్ర సొంతం

బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర యాక్షన్ హీరోగానే కాదు.. ఆయన రొమాంటిక్ అపీల్‌తోనూ ప్రేక్షకుల్ని థ్రిల్ చేశాడు. ఆరు దశాబ్దాల ఫిల్మ్ కెరీర్‌లో ఎన్నో హిట్స్ సాంగ్స్‌లో నటించారు ధర్మేంద్ర. అతని సుదీర్ఘ కెరీర్‌లో సుమధురమైన గీతాలు ఎన్నో ఉన్నాయి. ధర్మేంద్ర నటించిన ఆల్ టైం హిట్ సాంగ్స్ కేటగిరీలో లోఫర్ చిత్రంలోని పాట నిలుస్తుంది. ఓ ఆజ్ మౌసమ్ బడా బేహిమాన్ హై అంటూ సాగే పాటలో ధర్మేంద్ర తన యాక్టింగ్ స్కిల్స్‌తో థ్రిల్ పుట్టిస్తాడు. లవర్ బాయ్ రోల్‌ను చాలా డిఫరెంట్‌గా పర్ఫార్మ్ చేశాడు. పాటలో ఉన్న సాహిత్యాన్ని తన హావభావాలతో ధర్మేంద్ర పలికించిన తీరు ఇప్పటికీ బాలీవుడ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. 1973లో లోఫర్ చిత్రం రిలీజైంది. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ ఆ ఫిల్మ్‌కు మ్యూజిక్ అందించారు. ఆ పాటను ఆనంద్ భక్షీ రాశారు. ఆ వండర్‌ఫుల్ సాంగ్‌ను పాడింది మహమ్మద్ రఫీ. తన స్వరంతో రఫీ ఆ సాహిత్యంలోని అద్భుతాన్ని చూపించారు. ఇక ధర్మేంద్ర మాత్రం తన నటనతో అందమైన పదాలు పలకలేని భావాన్ని వ్యక్త పరిచారు. చాలా డెప్త్‌గా ఉండే ఆ పాటను.. తన కంటి కదలికలతో ..చాలా స్మూత్‌గా నటిస్తూ ధర్మేంద్ర అప్పటి ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించాడు. ఆ క్యారెక్టర్‌లో ఉన్న గాఢత్వాన్ని చాలా నేచురల్‌గా నటిస్తూ ఆ పాటలో ప్రజెంట్ చేశారు. సైలెంట్‌గా వేదనకు గురవుతున్న ఆ భావాన్ని ధర్మేంద్ర తన నటనతో వ్యక్తం చేసిన తీరు అనిర్వచనీయం. ఆనెవాలా కోహీ తూఫాన్ హై అంటూ ఆయన తన యాక్టింగ్‌తో ఆ పాటకు వన్నెతెచ్చారు. 1977లో రిలీజైన డ్రీమ్‌గర్ల్ చిత్రంలోని కిసీ షాయర్ కి గజల్ డ్రీమ్‌గర్ల్ అంటూ సాగే పాట ధర్మేంద్ర కెరీర్‌లో మరో హైలెట్. ఈ ఫిల్మ్‌లో డ్రీమ్‌గర్ల్ పాత్రను హెమామాలిని పోషించింది. అయితే ధర్మేంద్ర, హేమా మాలినీ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ ఈ ఫిల్మ్‌లో చూడవచ్చు. పల్ పల్ దిల్ కీ పాస్(బ్లాక్ మెయిల్, 1973), హమ్ బెవఫా హర్‌గిజ్ నా తే(షాలిమార్, 1978), ఆప్‌కీ నజరోన్ నే సంజా(అన్‌పడ్, 1962),



అబ్ కీ సాజన్ సావన్ మే(చుప్కే చుప్కే(1975), యే దిల్ తుమ్ బిన్ లత్తా నహీ(ఇజ్జత్, 1968), సాతియా నహీ జానా కీ జీ నా లగే(ఆయా సావన్ జూమ్ కే, 1969), యే దోస్తీ హమ్ నహీ తోడేంగే(షోలే, 1975), ఓ మేరీ మెహబూబా(ధరమ్ వీర్, 1977), మై జాత్ యమ్లా పగ్లా దీవానా(ప్రతిజ్ఞ, 1975), అరే రఫా రఫా దేకో(కహానీ కస్మత్ కీ, 1973), జిల్‌మిల్ సితారో కా ఆంగన్ హోగా(జీవన్ మృత్యు, 1970), కల్ హి హసీన్ ములాకత్ కే లియే(చారల్, 1976), కో హసీనా జబ్

రూత్ జాతి హై(షోలే, 1975) లాంటి ఎన్నో హిట్ సాంగ్స్‌లో ధర్మేంద్ర నటించారు.



# 'మహాకాళి'గా భూమి శెట్టి.. ఫస్ట్‌లుక్ రిలీజ్



తన సినిమాటిక్ యూనివర్స్ (పీవీసీయూ) నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా రానున్న మూడో సినిమా 'మహాకాళి' ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ముస్తాబవుతోంది. దీనికి ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా ఈ చిత్రంలో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. 'విశ్వంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి ఇటీవల 'కింగ్డమ్'లో కనిపించిన విషయం తెలిసిందే. అందులో సత్యదేవ్ భార్యగా ఆమె అలరించారు. ఇక 'మహాకాళి' షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తయినట్లు సమాచారం ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా శుక్రాచార్యుడిగా నటిస్తున్నారు. గతంలో ఈ సినిమా గురించి ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. "మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం" అని అన్నారు. ఈ వారం ఓటీటీలో అదిరిపోయే చిత్రాలు.. వీటిని అస్సలు మిస్సవద్దు! ఈ యూనివర్స్‌లో భాగంగా ఇటీవల 'అధీర'ను ప్రకటించారు. ఎస్‌జే సూర్య కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సూపర్ హీరో ఫిల్మ్‌కు శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించనున్నారు.

# ఈ అవార్డ్ నా అభిమానులకు అంకితం.. అల్లు అర్జున్ ట్వీట్



ప్రతిష్టాత్మక అవార్డ్‌ను తన అభిమానులకు అంకితమిస్తున్నానని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. ఇలాంటి ?అరుదైన గౌరవమిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది అవార్డులు పొందిన వారికి హృదయపూర్వక అభినందనలు చెబుతూ ఐకాన్ స్టార్ ట్వీట్ చేశారు. 2024 ఏడాదిగానూ ప్రకటించిన దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ?అవార్డులను తాజాగా ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల్లో మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. అంతేకాకుండా పుష్ప-2 మూవీకి గానూ ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవీశ్రీ ప్రసాద్ అవార్డ్ దక్కించుకున్నారు. ఈ అవార్డ్స్‌లో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ సినిమా సత్తా చాటింది. దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2025లో ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. గతేడాది విడుదలై ప్రేక్షకుల్ని భయంతో పరుగులు పెట్టించిన శ్రద్ధాకపూర్ మూవీ స్త్రీ- 2 ఉత్తమ చిత్రంగా అవార్డును దక్కించుకుంది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా కార్తీక్ ఆర్యన్, కృతి సనన్ నిలిచారు. చందు ఛాంపియన్ చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడిగా కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్‌గా దినేశ్ విజన్ అవార్డులు సొంతం చేసుకున్నారు. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా లాపత్తా లేడీస్, ఉత్తమ నటీనటులుగా విక్రాంత్ మాస్సే, నితాన్షీ గోయెల్ అవార్డులు దక్కించుకున్నారు. ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఏఆర్ రెహమాన్ నిలిచారు.




# చిరంజీవి-వెంకీ సినిమా కోసం స్పెషల్ సాంగ్ ప్లాన్ చేసిన అనీల్.. స్టార్ హీరోయిన్‌తో..

తెలుగు సినిమా ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి 'మన శంకర వరప్రసాద్ గారు'. మెగాస్టార్ చిరంజీవి, హిట్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న చిరంజీవి, ఈసారి పూర్తి కామెడీ టచ్‌తో, పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించబోతున్నారని టాక్.అనిల్ రావిపూడి సిగ్నేచర్ కామెడీ టైమింగ్, చిరంజీవి ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే ఎలా ఉంటుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా సంక్రాంతి 2026లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. ఆ పాట కోసం ఓ స్టార్ హీరోయిన్‌ను తీసుకోవాలనేది అనిల్ రావిపూడి ఆలోచనట. కమర్షియల్ ఎలిమెంట్స్ దృష్టిలో పెట్టుకుని ఈ సాంగ్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేస్తున్నారని ఫిల్మ్‌నగర్ టాక్. ఈ పాట సినిమా హైలైట్‌గా నిలుస్తుందని బజ్. ఇటీవల మెగాస్టార్ మాట్లాడుతూ .. "ఇది పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.

# తన పాత్ర కోసం 50 కిలోల బరువైన నగలు ధరించిన సోనాక్షి..

## ఏ నాడు మహేష్ సాయం కోరలేదన్న సుధీర్

టాలీవుడ్ హీరో సుధీర్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న "జటాధర" సినిమా విడుదలకు సిద్ధమైంది. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనాక్షి సిన్హా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. అలాగే చాలా ఏళ్ల తర్వాత మాజీ హీరోయిన్ శిల్పా శిరోద్కర్ ఈ సినిమాతో తెలుగు తెరపై మళ్లీ సందడి చేయనున్నారు.ఈ చిత్రాన్ని వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో, శివిన్ నారంగ్, నిఖిల్ నందా, అరుణ అగర్వాల్, శిల్పా సింఘాల్ నిర్మిస్తున్నారు. అక్షయ్ కేజ్రీవాల్, కుసుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. మూవీ ప్రమోషన్‌లో భాగంగా నవంబర్ 1న నిర్వహించిన 'జటాధర' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో సుధీర్ బాబు, శిల్పా శిరోద్కర్, దర్శకులు, నిర్మాతలు, ఇతర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. "నేను నెపో కిడ్ ని కాదు. 200 రూపాయలు కట్టి జిమ్ చేసేవాళ్లం. కృష్ణగారి అల్లుడు, మహేష్ బావగా నాకు దక్కింది ఎక్స్‌ట్రా కాఫీ మాత్రమే. నా తొమ్మిదినెలల కొడుకును చేతిలో పెట్టుకుని కెరీర్ గురించి ఆలోచించా. నాకు ఆకలి బాధ తెలియదు కానీ, ముద్ద దిగకపోవడం తెలుసు. కృష్ణానగర్ కష్టాలు తెలియకపోయినా, కారులో కూర్చుని ఏడవడం నాకు తెలుసు. మహేష్‌ని ఎప్పుడూ ఏ హెల్ప్ అడగలేదు అని అన్నాడు.






Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.